
గురజాడ వీధి

# పావురం




"సమ్‌థింగ్, సమ్‌థింగ్ రాంగ్!" అంటూ గొణుక్కో సాగాడు హరి. క్లాసులో కూర్చోవాలనిపించలేదు. హఠాత్తుగా క్లాసు నుంచి బయటకు వచ్చాడు. పుస్తకాలు కళ్ళజోడు అట్లాగే టేబుల్‌పై వదిలేసి.

"సార్! మీ పుస్తకాలు" వెనుకనుంచి కుర్రాడు అరుస్తున్నాడు. వాడివైపు తీక్షణంగా చూసి "నీపేరు అబ్దుల్లా కదూ!" అన్నాడు ఏదో గుర్తుకొచ్చిన వాడిలా.

"అవును సార్!" అన్నాడు వాడు అర్థంకాని ముఖంతో.

"అల్లా గొప్పవాడు! ధైర్యంగా ఉండు!" అంటూ ముందుకు సాగాడు. అబ్దుల్లా తెల్లముఖం వేశాడు. వాడికేం అర్థం కాలేదు.

పరధ్యానంగా అట్లాగే నడుచుకుంటూ స్టాఫ్‌రూమ్‌లోకి వెళ్ళాడు హరి. "ఏంసార్! అప్పుడే వచ్చారు. క్లాస్ అయిపోయిందా?" లక్ష్మీబాయి, తెలుగు లెక్చరర్ అడిగింది. ఆయన అదేం పట్టించుకోనట్లుగా 'ఊళ్ళో గొడవలేమయినా అవుతున్నాయా?' అన్నాడు ఆందోళన పడుతున్న ముఖంతో. "లేదే!" ఎస్.ఎన్.రావు, ఇంగ్లీషు లెక్చరర్ వింతగా చూశాడు ఆయనవంక.

హరికి ఎందుకో కంగారు ఉంది. ముఖం నిండా చెమటలు పడుతున్నాయి. ఏదో చెడ్డవార్త వినాల్సి వస్తుందనే భావం లోపల గుబగుబలాడుతుంది. ఆతని గుండెల్లో పదేపదే భయంలాంటి, కంగారులాంటి భావం "తీతువు అరువులాగా నా గుండెల్లో ఈ శబ్దం ఏమిటి? ఏ ఉపద్రవం రానుందో?" అని దిగులు పడ్డాడు.

లైబ్రరీవైపు వెళ్ళాడు. ఎంతో నిశ్శబ్దంగా వుండాల్సిన లైబ్రరీ గొడవ గొడవగా వుంది. "ఇన్‌డిసిప్లిన్! ఇన్‌డిసిప్లిన్!" అంటూ గొణుక్కున్నాడు. "మూర్తీ ఏవైంది! ఎందుకింద కంగాళీగా వుంది లైబ్రరీ!" లైబ్రేరియన్‌పై మండిపడ్డాడు. 'ఏం లేదుసార్! పావురాళ్ళు కొన్ని లోపలి గదుల్లో చేరాయి. రాక్‌లపైన కాపురం పెట్టాయి. పైనున్న గదులన్నింటిలో రెట్టలువేసి పాడుచేశాయి. ఎప్పుడూ కువకువమంటూ ఒకటే గొడవ! కుర్రాళ్ళను పంపాను తోలమని. అవి దొరక్కుండా లైబ్రరీ అంతా ఎగురుతూ గొడవ చేస్తున్నాయి" సంజాయిషీలాగా చెప్పేడు లైబ్రేరియన్. తెల్లనిపావురం ఒకటి హరిముఖాన్ని రాసుకుంటూ వెళ్ళిపోయింది.

# డా. వి. చంద్రశేఖరరావు

'కువ, కువ' హాయిగా మెత్తగా లోచింది దాని అరువు. "పావురాళ్ళు శాంతికి చిహ్నాలు కదా! వది లెయ్యక పొయ్యావా?" ఏదో గుర్తుకొచ్చిన వాడిలా అన్నాడు హరి. "ఊరుకోండిసార్! మీరు మరీ భావుకులైపోతున్నారు. ఈ మధ్య!" అంటూ ప్రేమగా కసిరాడు లైబ్రేరియన్.

లైబ్రరీ లోపలంతా హడావుడిగా వుంది. ఊప్, ఊప్ మంటూ పావురాళ్ళను తరుముతున్నారు కుర్రవాళ్ళు. వాళ్ళలో ఒకడు. కసిపట్టినట్లుగా కోపంగా వాటి వెంట పరుగిడుతున్నాడు. "రిలాక్స్! రిలాక్స్! ఇది యుద్ధరంగం కాదు!" అని ఆకుర్రాడికి చెప్పాలనిపించింది హరికి. వాడువినే మూడ్‌లో లేడు.

వాళ్ళ హడావుడికి పుస్తకాల రాక్‌లు పక్కకు వొరిగి దబ్‌దబ్ మంటూ పుస్తకాలు నేలపై జారాయి. వందలాది పుస్తకాలు మొదటి అంతస్థులోంచి క్రిందకు జారి నేలపై గుట్టలు గుట్టలుగా పడ్డాయి. సరిగ్గా అప్పడే కోపంగా పరుగిడుతున్న కుర్రవాడి చేతిలోని కర్రతగిలి ఒక పావురం కువ కువమని మూలుగుతూ నేలపై పడింది. ముక్కులోంచి రక్తం, అది గిలగిలలాడుతుంది. నేలపాలైన పుస్తకాలు, గిలగిలలాడుతున్న పావురం, హరికి బాధాకరమైన ప్రతీకలా తోచింది. ఆయన లోపలి తీతువు మళ్ళీ ఆలజడి మొదలు పెట్టింది. ఒక అసీజీనెస్ ముఖమంతా పాకింది. "మూర్తీ!ఏమిటో రాక్షసం! ఇట్లా పావురాన్ని చంపటం, పుస్తకాల్ని నేలపాలు చేయటం!" కోపంగా అరిచాడు హరి. ఎపాలజటిక్ చూశాడు లైబ్రేరియన్. మీరట్లా పది నిముషాలు బయట నిలబడండి. క్షణాల్లో అంతా సర్దేస్తాను" అని ఆయనకు నచ్చజెప్పి "రంగారావు! ఇంక పావురాళ్ళ వేట ఆపి, పుస్తకాలు సర్దండి! అంటూ వాళ్ళకు ఆజ్ఞలు జారీ చేశాడు లైబ్రేరియన్.

పెరుగుతున్న అసీజ్‌నెస్‌ను ఎట్లా కంట్రోలు చెయ్యాలో అర్థంకాలేదు హరికి. 'ఏదైనా మందు వేసుకుంటేనో' అని ఆలోచించాడు. బి.పి.కోసం డాక్టర్లు ఇచ్చిన 'ఎటెనలాల్' బిళ్ళలు జేబులోనే ఉన్నాయి. ఈ వచ్చిన ఇబ్బంది బి.పి. లాగా తోచటం లేదు. ఇది పూర్తిగా మానసికమైన ఇబ్బందిలాగే తోస్తుంది. గతంలో కూడా ఇట్లా వచ్చినట్లు గుర్తు. కానీ ఎప్పుడు ఎట్లా వచ్చిందో గుర్తుకు రావటం లేదు. చాలాసేపు ఆలోచించి ప్రస్తుతానికి ఒక ఎటెనలాల్ టాబ్లెట్లు వేసుకుందాం అని నిర్ణయించుకున్నాడు.

క్యాంటిన్‌కి వెళ్ళి–ఒక కాఫీ ఆఫర్ చేశాడు. క్యాంటిన్ కుర్రవాళ్ళతో కిక్కిరిసి ఉంది. నలుగురైదుగురు కుర్రవాళ్ళు బల్లలపై విలాసంగా కూర్చున్నారు. వాటిచుట్టూ ఒక పెద్ద గుంపులాగా మూగి ఉంది. స్టీరియోలో వస్తున్న సినిమా పాటకు రెస్పాన్స్‌గా టేబుల్‌పై తాళం వేస్తున్నారు. ఒకళ్ళిద్దరు ఆ పాటను హమ్‌చేస్తూ డాన్స్ చేస్తున్నారు. వాళ్ళు ప్రపంచాన్ని పట్టించుకోనంతగా ఆ పాటలో లీనమై




● మనం కొంచెం మనుషుల్లాగా బతకాలంటే చెయ్యాల్సిన కర్తవ్యం ఏమిటి?



# విలువలు విలువలే

ఊర్మిళకు మధ్య తరగతి సాంప్రదాయాలు, విలువలు ఉన్నందువల్లనే వర్మ సినిమాల్లో మినహా మిగతా సినిమాల్లో ఎక్స్‌పోజ్ చేయడం లేదని బాలీవుడ్ జనం చెవులు కొరుక్కుంటున్నారు. దానికి ఊర్మిళ ఓ చక్కటి సమాధానమిచ్చింది. "అసలు విలువల్లో మధ్య తరగతివి, ఉన్నత తరగతివి అంటూ ఏమీ లేవు. విలువలు విలువలే విలువలంటే ఒక వ్యక్తిని వర్ణించే లక్షణాలు, పద్ధతులు జంతువుల నుండి మనుష్యులను వేరు చేసేది విలువలే. నేను నమ్మే విలువల వల్ల నన్ను నేను కట్టడిలో వుంచుకోవాలి. అందుకు నాకు బాధేం లేదు. రాజీపడే ప్రస్తకి లేదు" ఇలా ఒక చాంతాడంత సమాధానం ఇచ్చింది.

పొయ్యారు. హరి రాకను కూడా గమనించలేదు. పాటను డిస్టర్బ్ చేస్తూ ఇద్దరు కుర్రవాళ్ళు మాత్రం మేనేజర్‌తో పెద్దపెద్దగా వాదిస్తున్నారు. కాసేపటికి మేనేజర్ ఓడిపోయినట్లుగా ముఖంపెట్టి స్టీరియో ఆపివేశాడు. హఠాత్తుగా ఆగిపోయింది. డాన్స్ చేస్తున్న కుర్రవాళ్ళలో ఒకడు "ది సీజ్ బార్బేరిషన్!" అంటూ పెద్దగా అరుస్తూ కౌంటర్ దగ్గరకు వెళ్ళాడు. "ఇట్ ఈజ్ ఇన్‌సల్టింగ్ అవర్ సెంటిమెంట్స్" కౌంటర్ దగ్గరనున్న కుర్రవాడు వాదిస్తున్నాడు. హరి వాణ్ణి గుర్తుపట్టాడు. అబ్దుల్లా, పొద్దున పలకరించిన డిగ్రీ స్టూడెంట్. "ఈ పిల్లలెందుకు ఇట్లా పొట్లాడుకుంటున్నారు" విసుగ్గా కౌంటర్ దగ్గరకు వెళ్ళాడు హరి. "వాట్ ఈజ్ హాపెండ్ అబ్దులిలా!" విసుగ్గానే అడిగాడు. "చూడండి ఆ ఒక్కపాట పెట్టొదంటే వినటం లేదు" అంటూ కంప్లైంటు చేశాడు. "ఏం పాటది?" ఆసక్తిగా అడిగాడు హరి. "అదే. .."ఆ పాటను పలకడానికి ఇష్టపడ లేదు అబ్దుల్లా. "ముస్తఫా! ముస్తఫా డోంట్ వర్రీ ముస్తఫా!" పక్కనున్న కుర్రాడు హమ్ చేస్తున్నట్లుగా చెప్పాడు. కాసేపు ఏం మాట్లాడాలో అర్థం కాలేదు వారికి. "ఓకే! " ఆపేస్తానన్నానుగా కౌంటర్‌లో మేనేజర్ సర్ది చెబుతున్నాడు. అబ్దుల్లా కోపంగా బయటకు వెళ్ళాడు. హరికూడా విసుగ్గా బయటకు నడిచాడు. "ఏ పొడుచుకొచ్చింది...గాడెస్. సరస్వతికి బట్టలు లేకుండా బొమ్మలేసినవ్వడు...." మిగిలిపోయిన కుర్రవాళ్ళు స్వీపింగ్ కామెంట్స్ పాస్ చెయ్యటం మొదలుపెట్టారు. తేనెవుట్ట చెదిరి ఈగలు ఝుమ్మని రొద పెట్టినట్లుగా అరిచాడు. "నేనేనా? ఎందుకింత ఉద్రేకం నాకు?"అని తనలో తాను అనుకున్నాడు హరి. పిల్లలందరూ లోలోపల గొణుక్కుంటూ బయటకు వెళ్ళారు. కాంటీనే ఖాళీ అయింది. ఆ నిశ్శబ్దంలో మళ్ళీ అలజడి పెరగటం మొదలు పెట్టింది హరికి.

స్టాఫ్ రూమ్ వైపు నడిచాడు హరి. క్యాంటిన్‌లో మళ్ళీ "ముస్తఫా ముస్తఫా!" పాట వినబడటం మొదలు పెట్టింది. బయటకు వెళ్ళిన కుర్రవాళ్ళు లోపలికి వెళ్ళటం మొదలు పెట్టారు పాటను హమ్ చేసుకుంటూ. లైబ్రరీ దగ్గర పావురాళ్ళ వేట ఇంకా కొనసాగుతుంది. ఒక కుర్రవాడు లైబ్రరీ పైకి ఎక్కి బురుజులాగా ఉన్న ప్రదేశాన్ని కర్రలతో తొలుస్తున్నాడు. గూడులోపల వున్న పావురాళ్ళు భయంతో టప్‌టప్ మంటూ పైకిలేచాయి. వాటి అరుపులతో ఆకాశం గొడవ గొడవగా ఉంది. పెళపెళమంటూ గూడు కూలిపోయింది. అప్పుడు హఠాత్తుగా ఏదో మెరిసింది హరికి. తన మనస్సు లోపలి అనీజీనెస్‌కు కారణం అర్థమైంది. ఆ వేళ డిసెంబర్ ఆరు.

ఎస్.ఎన్.రావు ఎదురైనాడు. "క్లాసులు లేవు. ఇంటికి వెళుతున్నాను. మీరూ వస్తారా! ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను. అన్నాడు". "క్లాస్ లెందుకులేవు?" కంగారుగా అడిగాడు హరి. ఊళ్ళో గొడవలుగా వున్నాయట. కలెక్టర్ ముందు జాగ్రత్తగా ప్రొహిబిషన్ ఇచ్చాడట!" హరి గుండెల్లోని అలజడి పెరిగింది. గుండెలోపల దబ్‌దబ్ మంటూ చప్పుడు. కొండకు తగిలి విరిగిపోతున్న అలల్లా. గుండె ఆగిపోతుందేమో అని భయపడ్డాడు హరి.

యన్.ఎస్.రావును వెళ్ళిపొమ్మని చెప్పాడు. హరి ఒక్కడే స్టాఫ్ రూమ్‌వైపు వెళ్ళాడు. హరికి చాలా దిగులుగా ఉంది. ఎవరైనా(ఓదారిస్తే బాగుండు అనిపించింది. కుర్రవాళ్ళు హుషారుగా, ఆనందంగా ఇళ్ళకు వెళ్ళటం ఏమీ బాగా లేదనిపించింది. "కులాసాగా ఉండాల్సిన సమయం కాదర్రా! కళ్ళముందరో శవం వుంది!" అని పెద్దగా అరవాలనిపించింది.

యాభై యారేళ్ళ హరికి హిస్టరీ అధ్యాపకుడుగా పెద్దపేరుంది. అమరావతి దగ్గర వున్న ఆర్కియోలాజికల్ తవ్వకల్లు ఆయనకు గొప్పపేరు వచ్చింది. ఎంచేతనో బ్రహ్మచారిగా ఉండిపోయేడు. ధార్మికుడిగా మేధావిగా ఆయన కెంతోపేరు. చరిత్రను కొత్త కోణంలోంచి చూసిన అధునికుల్లో ఒకడుగా ఆయన గురించి చెప్పకుంటారు.

స్టాఫ్‌రూమ్‌లో హరి ఒక్కడే కూర్చుని ఉన్నాడు. కాలేజీ మెల్లమెల్లగా నిర్మానుష్యం అయ్యింది. వాచ్‌మెన్‌లు తలువులు మూసివేసుకొంటున్న సమయానికి హరి మెల్లగా లేచాడు. చిన్న చేతిగుడ్డ సంచిలో పుస్తకాల్ని సర్దుకొని బయటకు అడుగులు వేశాడు.

బజారులన్నీ భయాన్నీ, దిగులును ముఖంపై తొడుకున్నాయి. షట్టర్లన్నీ మూసివేస్తున్నారు షావు వాళ్ళు. ఆటోరిక్షాలు, స్కూటర్లు వేగంగా పరుగులు తీస్తూ కళ్ళముందు నుంచి అదృశ్యం అవుతున్నాయి. రెండు మూడు జీవుల్లో పోలీసు దళాలు తరలివెళ్తున్నాయి. అట్లాగే వీధుల్లో మొండిగా నడవటం మొదలు పెట్టాడు హరి.

వీధులన్నీ నిశ్శబ్దంగా ఉన్నాయి. కానీ పెనుశోకం ఏదో వినబడీ వినబడక వెంటాడుతున్నట్లుగా ఉంది. అంతటి నిశ్శబ్దంలో ఒక దృశ్యం హరిని చట్టుక్కున అకట్టుకొంది. విశాలమైన వీధిలో అతనొక్కడే. పన్నెండేళ్ళు కూడా వుండవు. స్కూలు యూనిఫారంలో ఉన్నాడు. కుంచె, రంగుడబ్బా. ఏకాగ్రతతో గోడపై నినాదమేదో రాస్తున్నాడు గొప్పదృశ్యం. ప్రపంచమంతా శూన్యమై. వాడొక్కడే మిగిలినట్లుగా, రేపటి కోసం ఇవాల్టి చరిత్రను రాస్తున్న చిట్టచివరి మానవుడిలా.

దృశ్యం చెదిరింది. పోలీసు జీవు అటుగా వెళుతూ వాడిపక్కనే ఆగింది. అందులోంచి ఖాకీ మృగం. కాలరు పట్టుకొని ఆ కుర్రవాణ్ణి వెనక్కు లాగి, నేలపై విసిరికొట్టు, ననుపైన, మృధువైన వాడి ఛర్మంపై లాఠీతో బాది–"ఫో! పరిగెత్తు! ఈ మధ్యన కనిపించావంటే చంపేస్తాను!" అంటూ గర్జిస్తున్నాడా పోలీసు.

కుర్రవాడు పక్కపీధిలోకి పరుగెత్తాడు. జీవు వెళ్ళిపోయింది. ఒక హింస తాలూకు చిహ్నాలు మాత్రం అక్కడ ఉన్నాయి. డబ్బాలోని ఎర్రరంగు ఒలికిపోయింది. కుంచె ముక్కలు ముక్కలయింది.

హరి అటు వైపు నడిచాడు. గోడపైన పూర్తికాని నినాదం. "లెట్ అజ్ ఆల్ విల్ ఇన్‌పీస్!" అంటూ ఇంగ్లీషు రాసి ఉందా నినాదం. ఆ నినాదం క్రిందనున్న మూడు పంక్తుల కవిత ఒకటి హరిని ఆకట్టుకొంది.

"ఒక స్వప్నం ఇంకా మిగిలి వుంది
వేసవిలో మొలిచే పచ్చికలా
రండి! పావురాన్ని పెంచుదాం!"

క్షణం పాట విస్మయం చెందాడు హరి. భక్తితో క్రిందకు వంగి విరిగిపోయిన కుంచె తాలుకు ముక్కల్ని ఏరుకుని సంచిలో దాచుకున్నాడు. గొప్ప ఏంటిక్ సంపద పొందినట్లుగా అనిపించింది హరికి.